


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 01 | జూలై | 2026 | పేజీలు: 08


# ప్రజల ఆరోగ్యానికే పెద్దపీట

**భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎంఆర్ఐ యంత్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**






**అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎంఆర్ఐ యంత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ..మిగతా 2లో



# చదువుతోనే ఉజ్వల భవిత

**ప్రభుత్వ బడుల్లో అత్యుత్తమ బోధన**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పాఠశాల పూర్వ విద్యార్థి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన తరగతి గదులు ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**

**స్కూల్ అభివృద్ధికి ఎమ్మెల్యే రూ. లక్ష విరాళం**

**క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంస**





**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో :** విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పాఠశాల పూర్వ విద్యార్థి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన తరగతి గదులను ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ప్రారంభించారు. జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్ ..మిగతా 2లో

# వేగిరంగా మేడారం ప్రగతి పనులు

**జాతర వైభవానికి ముందస్తు సన్నాహాలు**

**వన మహోత్సవం, పారిశుధ్య కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని సూచన**

**భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు**



**ములుగు, అక్షిత ప్రతినిధి :** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర నేపథ్యంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణ, వన మహోత్సవ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ..మిగతా 2లో

# పకడ్బందీగా ఇంటింటి సర్వే

**స్కాన్ చేసి ఓటర్లకు ఇవ్వాలి**

**ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో బిఎల్ఓలు సహకరించాలి**

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల, అక్షిత న్యూస్:** ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మొదట చేపడుతున్న ఇంటింటి సర్వేను బిఎల్ఓలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. మంగళవారం ..మిగతా 2లో



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తనిఖీ**

**జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది ..మిగతా 2లో

## వేగిరంగా మేడారం ప్రగతి పనులు





**మొదటి పేజీ తరువాయి...**

అధికారులను ఆదేశించారు. మంగళవారం మేడారం హరిత హోటల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

**వన మహోత్సవానికి సమగ్ర కార్యాచరణ: కలెక్టర్**

మేడారం పరిసర ప్రాంతాల్లో వన మహోత్సవ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి పెద్దఎత్తున మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. జిల్లా పంచాయతీ, మండల అభివృద్ధి, కార్యనిర్వాహక అధికారులు పరస్పర సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, అటవీ శాఖ నర్సరీల నుంచి అవసరమైన మొక్కలను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి**

మేడారం పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జాతరకు వచ్చే భక్తులకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్, ఎం. సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్ ఈఈ, మేడారం పూజారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటింటి సర్వే





**మొదటి పేజీ తరువాయి...**

గద్వాల పట్టణ పరిధిలోని 21వ వార్డు 233, 234 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బూత్ లెవెల్ అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ బిఎల్ఓలు ప్రతిరోజూ తమ పరిధిలోని ఇంటింటికి తిరిగేందుకు ప్రణాళిక రూపొందించుకొని, నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా ముందు కెళ్లాలన్నారు.ప్రతి ఫామ్ ను స్కాన్ చేశాకే ఓటర్లకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో బూత్ లెవెల్ ఏజెంట్లు, స్థానిక యువత ఓటర్లకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు ఇండ్లను సందర్శించి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫ్ఞ ఫారాలను అందజేశారు. ఈ పర్యటనలో స్థానిక కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, సూపర్వైజర్ వెంకటేశ్వర్ రెడ్డి, బిఎల్ఓ శాంతమ్మ, బిఎల్ఎలు, తదితరులున్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిత

**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే అందించి.. అభినందించారు. అలాగే ఉద్యోగ విరమణ పొందుతున్న డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయుడిని సన్మానించి.. వారి సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ విద్యాలయంలో అదనపు తరగతి గదులు పూర్తి చేయించామని తెలిపారు.

ఈ విద్యాలయంలో బోధన, వసతులపై నమ్మకంతో తల్లిదండ్రులు పిల్లలను అడ్మిషన్ చేస్తున్నారని వివరించారు. 400 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పదో తరగతిలో ఈ పాఠశాల నుంచి చాలా మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని వెల్లడించారు. ప్రతి విద్యార్థి తమ నేపథ్యం ఏదైనా తాము ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే తాము అనుకున్న లక్ష్యం చేరుకుంటారని పేర్కొన్నారు. వివిధ ఉద్యోగాలు, స్వయం ఉపాధి, ఇతర రంగాల్లో స్థిరపడిన తర్వాత విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని సూచించారు.





విద్యార్థి దశలో మొక్కలు నాటాలని, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని, నీటి వృథాను అరికట్టాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

**పాఠశాల అభివృద్ధిపై సీఎం దృష్టికి తీసుకెళ్తా..**

పాఠశాల పూర్వ విద్యార్థి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. పాఠశాల ఎంతో మందికి ధైర్యం ఇచ్చిందని, ఈ బడిలో సీటు రావడం చాలా కష్టంగా ఉండేదని గుర్తు చేశారు .తల్లితండ్రులకు కూడా నమ్మకం ఉందని తెలిపారు. అపుడు తమకు ఎంతో మంది ఉపాధ్యాయుల మార్గదర్శనం, సూచనలతో ఇప్పుడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డామని పేర్కొన్నారు.

వివిధ దేశాలు, ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వివరించారు. అందరూ సమానమేనని, ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివి.. ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యా శాఖ ను తన వద్ద పెట్టుకొని దేశంలో మోడల్ గా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వెల్లడించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు.

బొప్పాపూర్ స్కూల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధికి రూ. లక్ష విరాళం ప్రకటించారు. పాఠశాల అభివృద్ధిపై పూర్వ విద్యార్థిగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**

హాజరు, పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.

ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను



పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలో సంబంధిత మెడికల్ సూపరింటెండెంట్ డా.ధర్మరాజ్ ,ఆయుర్వేదిక కాలేజీప్రిన్సిపాల్ .డా,అనసూర్య,వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికే పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం లాంఛనంగా ప్రారంభించగానే జిల్లా ఆసుపత్రిలో హర్షధ్వానాలు మిన్నంటాయి. నీలం రంగు బెలూన్లతో అలంకరించిన ఎంఆర్ఐ కేంద్రం పండుగ వాతావరణాన్ని తలపించింది.

**ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ "10 ఏళ్ల అధికారంలో ఉన్న పాలకులకు వంద పడకల జిల్లా ఆసుపత్రికి ఒక సిటీ స్కానింగ్, ఒక ఎంఆర్ఐ మిషన్ తేవాలన్న ఆలోచన కూడా రాలేదు. ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి వ్యక్తిగత లాభాల కోసమే పాకులాడారు. కానీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చొరవతో, సీఎస్ సహకారంతో జిల్లాకు ఎంఆర్ఐ సదుపాయం వచ్చింది. ఇది ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని అన్నారు..

**జిల్లా ప్రజలకు వరం**

ఎంఆర్ఐ స్కానింగ్ కోసం వరంగల్, కరీంనగర్ వంటి నగరాలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు






చేసుకోవాల్సిన దుస్థితి జిల్లా ప్రజలకు తప్పింది. ఇకపై పేద, మధ్యతరగతి రోగులకు స్థానికంగానే ఉచితంగా అత్యాధునిక ఎంఆర్ఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి. సీఎం చేతుల మీదుగా, రాష్ట్ర సీఎస్ సమక్షంలో ప్రారంభం కావడంతో జిల్లా ప్రభుత్వాసుపత్రికి మహర్దశ పట్టింది.ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ మధుసూదన్, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# పంచాయతీ నిధులు పక్కదారి..?

**నిధుల దుర్వినియోగంలో సర్పంచ్ భర్త ప్రమేయం ఉందని గ్రామస్తుల ఆరోపణలు**

**మేడిపల్లిలో రూ5.లక్షల ఖర్చులకు తేలని లెక్కలు...**

**జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి..**

**ప్రత్యేక కమిటీతో విచారణకు డిమాండ్**




అక్షిత ప్రతినిధి భూపాలపల్లి(కాటారం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై వివాదం నెలకొంది. 2025–26, 2026–27 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన అభివృద్ధి పనుల పేరుతో సుమారు రూ.6 లక్షల మేర ఖర్చు చేసినట్లు రికార్డుల్లో నమోదు చేసినప్పటికీ, ఆ పనులు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.గ్రామపంచాయతీ రికార్డుల ప్రకారం వీధి దీపాల కొనుగోలు, అమరిక, సబ్‌మెర్సిబుల్ మోటార్ల మరమ్మతులు, కొత్త మోటార్ల కొనుగోలు, ఫాగింగ్ మిషన్, జంగిల్ క్లియరెన్స్, ట్రాక్టర్ మరమ్మతులు, ఫర్నిచర్, కార్యాలయ నిర్వహణ తదితర పనులకు భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేసినట్లు నమోదైందని గ్రామస్తులు తెలిపారు. అయితే, వాటిలో అనేక పనులు గ్రామంలో పూర్తిగా జరగలేదని లేదా అసలు కనిపించడం లేదని ఆరోపించారు.

వీధి దీపాల కొనుగోలు, ఫిట్టింగ్ పేరుతో దాదాపు రూ.45 వేల వరకు ఖర్చు చూపించినప్పటికీ, గ్రామంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ వీధి దీపాలు ఏర్పాటు కాలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. అలాగే మోటార్ల మరమ్మతులకు నిధులు ఖర్చు చేసిన కొద్ది రోజులకే కొత్త మోటార్లు కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో నమోదు కావడం అనుమానాలకు తావిస్తోందని తెలిపారు.జంగిల్ క్లియరెన్స్ పనులకు ప్రభుత్వ నిధులు ఖర్చు చేసినట్లు అధికారిక రికార్డులు చూపుతుండగా, అదే పనులను సర్పంచ్ స్వంత నిధులతో నిర్వహించినట్లు స్థానికంగా ప్రచారం జరగడం వల్ల అసలు ఏ నిధులతో పనులు జరిగాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు.

అదేవిధంగా, గ్రామపంచాయతీ వ్యవహారాల్లో సర్పంచ్ భర్త ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటూ నిధుల వినియోగం, పనుల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ అంశాలను గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్లు, టెక్నికల్ సాంక్షన్లు, వర్క్ ఆర్డర్లు, మెజర్‌మెంట్ బుక్స్ (ఎంబీలు), జీఎస్టీ బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, బ్యాంకు లావాదేవీలు, ఫొటోలు తదితర రికార్డులను పరిశీలించి జిల్లా స్థాయి ప్రత్యేక సాంకేతిక కమిటీతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలితే సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు, బాధ్యులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రికవరీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి హనుమాన్ యూత్ ఆర్థిక సహాయం



రామన్నపేట అక్షిత ప్రతినిధి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కన్నబోయిన కృష్ణయ్య కుటుంబానికి అండగా నిలిచేందుకు హనుమాన్ యూత్ (రిజిస్ట్రేషన్ నెం: 160/2013) సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి, మొత్తం ₹21,200 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా గ్రామ ప్రజలు, యువజన సంఘాలు, దాతలు అందరూ కలిసి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, మానవత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని, భవిష్యత్తులో కూడా అవసరమైన ప్రతి సందర్భంలో ప్రజలకు అండగా ఉంటామని హనుమాన్ యూత్ సభ్యులు తెలిపారు. “మన గ్రామం… మన బాధ్యత” అనే భావనతో ప్రతి ఒక్కరూ కష్టాల్లో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని అందించాలని హనుమాన్ యూత్ పిలుపునిచ్చింది.

ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు ఏబూసి రమేష్ కోయగూర బాలకృష్ణ, ఆవుల సాయి కుమార్, నేర్లకంటి శివ శంకర్, మద్యల చందు తదితరులు పాల్గొన్నారు

## యర్రగొల్లపహాడ్‌లో వాటర్‌షెడ్ పనుల సమీక్ష

**పరిశీలనకు వచ్చిన నాబార్డ్ డీడీఎం పసుల విజయ్‌కుమార్**






జనగామ అక్షిత బ్యూరో : గ్రామంలో అమలవుతున్న వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు నాబార్డ్ డీడీఎం పసుల విజయ్‌కుమార్ మానిటరింగ్ సందర్శన నిర్వహించారు.ముందుగా ఆయన వాటర్‌షెడ్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, కూరగాయల సాగు నమూనాలను పరిశీలించారు. రైతులకు అందుతున్న ప్రయోజనాలు, వ్యవసాయ అభివృద్ధి, భూసార పరిరక్షణ, నీటి వనరుల సమర్థ వినియోగంపై అధికారులు వివరాలు అందించారు. అనంతరం గ్రామ వాటర్‌షెడ్ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ చిర్ర సత్యనారాయణ రెడ్డి పాల్గొని, వాటర్‌షెడ్ పనుల పురోగతి, గ్రామాభివృద్ధిపై వాటి ప్రభావం గురించి వివరించారు.వాటర్‌షెడ్ కార్యక్రమాల విజయానికి ప్రజల భాగస్వామ్యం కీలకమని అధికారులు పేర్కొన్నారు. సమావేశం అనంతరం మహిళలకు రుణ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మారపాక వెంకట్, సీఈఓ నర్సింగం పాల్గొన్నారు. కమిటీ అధ్యక్షుడు ఉస్తాద్ యాదగిరి, దాసరి కమలాకర్, మారెమ్మ, మల్లేశం, రాజు, అజమీరా రాములు తదితరులు హాజరయ్యారు.

## వివాహాలు చేసుకున్న ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి

**పంచాయతీ కార్యదర్శి పాండు నాయక్**



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి వివాహాలు చేసుకున్న ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి పాండు నాయక్ సూచించారు మంగళవారం లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ గుద్దటి కృష్ణయ్య చేతుల మీదుగా ఇటీవల వివాహం చేసుకున్న కోడెల అనిల్ కుమార్ యాదవ్, నికిత జంటకు మ్యారేజ్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పాండు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో నూతన వివాహాలు చేసుకున్న ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ దగ్గరికి వచ్చి మ్యారేజ్ గ్రామపంచాయతీ దగ్గరికి వచ్చి మ్యారేజ్ రిజిస్టర్లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చుక్క బొట్ల కాసిం. గ్రామస్తులు శ్రీనివాస్ యాదవ్ నరేష్ యాదవ్ రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై కంది విత్తనాలు

**మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి**



వలిగొండ/ అక్షిత న్యూస్: మేలు రకమైన (పి ఆర్ జి 176) 5.16 క్వింటాళ్ల కంది విత్తనాలు సబ్సిడీపై వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో అందుబాటులో ఉన్నట్లు వలిగొండ మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఈ కంది విత్తనాలను రైతు పొందుటకు నాలుగు కేజీల ప్యాకెట్ మొత్తం ధర 520 రూపాయలకు గాను 120 సబ్సిడీతో కేవలం 400 రూపాయలు రైతు చెల్లించవచ్చునని, అలాగే రైతు తమ పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చి కంది విత్తనాలు తీసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఇట్టి సదవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని వారన్నారు.

## మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ జన్మదిన సందర్భంగా ఉప్పల ఆశ్రమ పాఠశాల భోజన సదుపాయం



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఉప్పల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మూడు పూటల భోజనం అందించడం చాలా మంచి ఆలోచన ఇలాంటి సేవా నిర్వహించడం తల్లిదండ్రులు లేని విద్యార్థులతో పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా వుంది అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మరియు తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ఉప సర్పంచ్ ఈశ్వర్ మాజీ సర్పంచ్ లలిత తుమ్మలకొండ సర్పంచ్ దేవుల నాయక్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్ వార్డ్ మెంబర్ దశరథ అజిలాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# మృతుల కుటుంబాలకు అండ

## రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ నాయక్ మాజీ వైస్ ఎంపీపి ఆనంద్



కల్వకుర్తి అక్షిత ప్రతినిధ కడ్తాల్ మండల కేంద్రంచెందిన ఓర్సు వెంకటమ్మ. కళ్యాణ్ కార్ పుష్ప బాయ్ అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి మృతి చెందారు .ఈవిషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రెండు మృతురాల కుటుంబాలకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 చొప్పున రెండు కుటుంబాల కు10,000 రూపాయలు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 ఒక్కో కుటుంబానికి 5000 చొప్పున రెండు కుటుంబాలకు10,000 మొత్తం20,000వేల రూపాయలను స్వయంగా మృతుల కుటుంబాల ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి ఎప్పుడూ ఏలాంటి సహాయం కావాలన్నా చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని అధైర్య పడద్దని చెప్పడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ వార్డు సభ్యులు గణేష్ మాజీ కో ఆప్షన్ సభ్యులు లయక్ అలీ నాయకులు వెంకటేష్ మహేష్ పాండు నాగరాజు యాదయ్య జంగయ్య శీను లక్ష్మణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సర్ కార్యక్రమంపై బిఎల్ ఏ ల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా

## కార్యక్రమంలో ఓటరు అవగాహనపై బిఎల్ ఏ లకు దిశానిర్దేశం చేశారు.



సత్తుపల్లి , అక్షిత న్యూస్: తల్లాడ మేజర్ పంచాయతీ మరియు తల్లాడ మండల స్థాయిలో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)కార్యక్రమం పై బిఎల్ ఏ (బూత్ లెవల్ ఏజెంట్)లకు అవగాహన కార్యక్రమం మిట్టపల్లి గ్రామం లో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటరు నమోదు మరియు ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ఎన్యూమరేషన్ ఫార్మ్ల విషయంలో బిఎల్ ఏ లు అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ తరఫున బిఎల్ ఏ లు పాటించాల్సిన విధానాలు, బాధ్యతలపై వివరంగా మాట్లాడారు.సెక్రటరీ లు, బిఎల్ ఏ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి, తల్లాడ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## నిబంధనలు పాటించని ఉపాధ్యాయుడికి మెమో జారీ.

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.





గద్వాల అక్షిత న్యూస్. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేలా చదవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం గద్వాలలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ సి ప్రతి విద్యార్థికి కీలక దశ అని, ప్రస్తుతం బాగా చదివితేనే తమ భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దుకోవచ్చున్నారు విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టుల్లో ప్రత్యేక దృష్టి సారించి సాధన చేసేలా ఉపాధ్యాయులు బోధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గతేడాది పదవ తరగతి విద్యార్థులు సాధించిన మార్కుల కంటే ప్రస్తుత విద్యార్థులు ఇంకా ఎక్కువగా సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఇటీవల జిల్లాలోని ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేకంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎవరైనా సెలవు పెడితే ఒకటి, రెండు రోజులు ముందుగానే సంబంధిత ఉన్నతాధికారులకు సెలవు చీటీ ఇవ్వాలని చెప్పినప్పటికీ పాఠశాలకు చెందిన ఒక ఉపాధ్యాయుడు మంగళవారం ఉదయం వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వడం ఏమిటని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు మెమో జారీ చేయాలని జిహెచ్ఎం రేణుకా దేవిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ తో పాటు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించారు. ఫుడ్ కమిటీ సభ్యులుగా ఉన్న విద్యార్థులు క్రమం తప్పకుండా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, అందుకు అనుగుణంగా భోజనాన్ని వండించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు యూ డైస్ లో నమోదు చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థిని నందిని ఫుట్ బాల్ లో ప్రతిభ చాటి గచ్చిబౌలిలోని నేషనల్ స్పోర్ట్స్ అకాడమీకి ఎంపికవడంతో కలెక్టర్ విద్యార్థినిని శాలువాతో సన్మానించి అభినందించారు.

# జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా 296.31 కిలోల గంజాయి దహనం

## జిల్లా ఎస్పీ నితికా పంత్...






ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో: కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 57 కేసుల్లో నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న 296.31 కిలోల డ్రై గంజాయి, 964 గంజాయి మొక్కలను జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్డీపీఎస్ చట్టంలోని నిబంధనలను అనుసరించి, పర్యావరణ కాలుష్య నియంత్రణ ప్రమాణాలను పాటిస్తూ ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా దహనం చేసినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. వీటి విలువ 1.70 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు.గత ఏడాది 53 కేసులకు సంబంధించి 117.856 కిలోల గంజాయి, 1,039 గంజాయి మొక్కలను ఇదే విధానంలో దహనం చేసినట్లు ఎస్పీ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించిన గంజాయిని నిబంధనల మేరకు నిర్మూలించడం జరిగిందన్నారు. కొందరు అక్రమార్జన కోసం గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు పాల్పడుతూ యువతను మత్తు పదార్థాల బారిన పడేస్తున్నారని, ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత స్థాయిలో తనిఖీలు, ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల సాగు, రవాణా, విక్రయం లేదా వినియోగానికి పాల్పడిన వారిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీకి జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ చైర్మన్గా వ్యవహరించగా, కమిటీ సభ్యులుగా అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు రవీందర్, బాలాజీ వరప్రసాద్, శ్రీనివాస్, వేణుగోపాల్, సబ్ ఇన్స్పెక్టర్లు సుధాకర్, మహేందర్, వెంకట కృష్ణ, రవికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల బస్సులను తనిఖీ చేయాలని డిమాండ్

## బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి కల్వకుర్తి ఎంవిఐ (రవాణా శాఖ అధికారికి) సాయి కృష్ణ కి బిఆర్ఎస్వి తరుపున వినతిపత్రం అందించడం జరిగింది.కల్వకుర్తి రవాణా శాఖ అధికారికి బిఆర్ఎస్వి కల్వకుర్తి తరపున ప్రైవేటు పాఠశాల బస్సులను తనిఖీ చేయాలని వినతి పత్రం అందిస్తూ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి చుట్టుపక్కల ప్రైవేటు పాఠశాలలు కుప్పలు తెప్పలుగా ఏర్పాటు చేసి విద్యను వ్యాపారం చేసుకుని సొమ్ము చేసుకుంటున్నాయని , పాఠశాలలో సామర్థ్యం లేని బస్సులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం అనటాన్ని బిఆర్ఎస్వి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పాఠశాల బస్సులను రవాణా శాఖ అధికారులు వెంటనే అతనికి చేసి సామర్థ్యం లేని బస్సులను కేసులు నమోదు చేసి పాఠశాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని దారమూని గణేష్ డిమాండ్ చేశారు.కల్వకుర్తి నియోజకవర్గంలో చాలా ప్రైవేటు పాఠశాలల బస్సులు సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకొని నడిపిస్తున్నారని,బస్సు డ్రైవర్లకు కనీసం రవాణా నియమ నిబంధనలు కూడా తెలియని, ఫోన్ మాట్లాడుతూ అతివేగంతో పాఠశాల బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే ఇదే అదునుగా అధికారులు తూతూ మంత్రంగా బస్సు సామర్థ్య పరీక్షలు నిర్వహించి నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని గణేష్ ఎద్దేవా చేశారు.పాఠశాల బస్సులో ఎక్కించుకునే విద్యార్థుల లిస్టుని బస్సుకు అతికించకపోవడం, బస్సులో కనీసం ప్రథమ చికిత్స సంబంధించిన మెడికల్ కిట్ కూడా లేకపోవడం విడ్డూరమని అన్నారు.బస్సులో విద్యార్థులు ప్రయాణిస్తున్నప్పుడు వారికి ఒక అటెండర్ని పెట్టకపోవడంతో పాటు బస్సు కిటికీలకు ఐరన్ సేఫ్టీ ఫిక్స్ చేయకపోవడం ప్రమాదాలకు కారణం అవుతున్నామని తెలిపారు.వెంటనే రవాణా శాఖ అధికారులు ప్రతి బస్సుని తనిఖీ చేసి సామర్థ్యాన్ని మించి విద్యార్థులను తరలిస్తున్న పాఠశాల యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు పాఠశాల గుర్తింపును రద్దుచేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని ఎమ్వీఐ అధికారికి దారమోని గణేష్ విజ్ఞప్తి చేశారు.అధికారులు చర్యలు తీసుకుని ఎడల స్వయంగా విద్యార్థి విభాగమే రోడ్డుపై బస్సుని నిలిపి పై అధికారులకు పట్టిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు బలగం కేశవులు,విజయ్ కుమార్,పెరుమాళ్ళ కృష్ణ , యాకుబ్,రమేష్ నాయక్, సోహెల్,జోగు నాగార్జున,శేఖర్,పరిశరాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పాఠశాలలకు 100 శాతం హాజరయ్యేలా

# ఉపాధ్యాయులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో** విద్యార్థులు పాఠశాలలకు 100 శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల పెట్రోల్ బంక్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు 100 శాతంతో పాఠశాలలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకొని, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు అవసరమైన పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యార్థులకు ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో పట్టు సాధించేలా తర్ఫీదు అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని తెలిపారు. బడి బయట తిరుగుతున్న విద్యార్థిని పాఠశాలకు ఎందుకు వెళ్లలేదని వివరాలు అడిగి ప్రతి రోజూ పాఠశాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించి వంటశాల, సరుకుల నిల్వ గదిని పరిశీలించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన ఆహారాన్ని అందించాలని, కాలం చెల్లిన సరుకులను వంట తయారీలో వినియోగించకూడదని తెలిపారు.. వర్షాకాలం దృష్ట్యా, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గురుకుల పాఠశాలకు ఇంకా రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ జయప్రద, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఓటు హక్కు కోల్పోకండి..

- **సర్ మ్యాపింగ్ తప్పనిసరి**
- **ఓటు హక్కు కాపాడుకోవాలంటే సర్ మ్యాపింగ్ తప్పనిసరి**
- **2002 ఓటర్ జాబితా పరిశీలించండి**
- **వివాహిత మహిళలు ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలి**
- **బిఎల్ఓ వద్ద సరైన మ్యాపింగ్ ఎంపికను స్పష్టంగా తెలియజేయండి**
- **ఓటు కోల్పోకుండా వెంటనే చర్యలు తీసుకోండి**

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి ప్రతి ఓటరు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా 2002 తర్వాత వివాహం చేసుకుని ఇతర గ్రామాలు లేదా పట్టణాలకు వెళ్లిన మహిళలు, 2002లో ఓటు హక్కు వయస్సు లేని యువత ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.

**2002 ఓటర్ జాబితా ఎందుకు కీలకం?**



ప్రస్తుతం సర్ మ్యాపింగ్ ప్రక్రియ 2002 ఓటర్ జాబితాను ఆధారంగా చేసుకుని నిర్వహిస్తున్నారు. ఆ జాబితాలో పేరు ఉన్నవారు లేదా వారి తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మల పేర్లు ఉన్నవారు ఆయా నిబంధనల ప్రకారం మ్యాపింగ్ చేయించుకోవాల్సి ఉంటుంది.

**వివాహిత మహిళలు ఏమి చేయాలి?**

2002 తర్వాత వివాహం చేసుకుని అత్తగారి ఊరికి వెళ్లిన మహిళల పేర్లు 2002 ఓటర్ జాబితాలో ప్రస్తుత నివాస ప్రాంతంలో ఉండకపోవచ్చు. అలాంటి వారు తమ పుట్టిన ఊరి 2002 ఓటర్ జాబితాలో తల్లిదండ్రుల పేరు, సీరియల్ నంబర్ గుర్తించి, ఆ వివరాలను ప్రస్తుత ప్రాంతంలోని బూత్ లెవల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ)కు అందించాలి.

సర్ లో మూడు రకాల మ్యాపింగ్‌లు

1. సెల్ఫ్ మ్యాపింగ్

2002 ఓటర్ జాబితాలో పేరు ఉండి, ప్రస్తుతం కూడా ఓటర్ జాబితాలో పేరు ఉన్నవారు సెల్ఫ్ మ్యాపింగ్ చేయించుకోవాలి.

2. యాడ్ ప్రోజెనీ

2002లో ఓటు హక్కు వయస్సు లేకపోవడం వల్ల పేరు లేకపోయినా, ప్రస్తుతం ఓటరుగా ఉన్నవారు తమ తల్లిదండ్రులు లేదా తాతలు, అమ్మమ్మల పేర్ల ఆధారంగా యాడ్ ప్రోజెనీ మ్యాపింగ్ చేయించుకోవాలి.

3. సెల్ఫ్ ప్రోజెనీ

2002లో 18 సంవత్సరాలు నిండినా, ఏదైనా కారణంతో ఓటర్ జాబితాలో పేరు లేకపోయిన వారు కుటుంబ సభ్యుల పేర్ల ఆధారంగా సెల్ఫ్ ప్రోజెనీ మ్యాపింగ్ చేయించుకోవాలి.

బి.ఎల్.ఓ వద్దకు వెళ్లేటప్పుడు తీసుకెళ్లాల్సినవి

2002 సార్ ఓటర్ జాబితాలో తల్లిదండ్రులు లేదా తాతలు, అమ్మమ్మల పేరు ఉన్న పేజీ కాపీ

ప్రస్తుత ఓటర్ గుర్తింపు కార్డు (ఎపిక్)అవసరమైన గుర్తింపు పత్రాలుఓటు హక్కు కోల్పోయే ప్రమాదం సర్ మ్యాపింగ్ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే ఓటరు జాబితాలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల ప్రతి ఓటరు ముందుగా 2002 జాబితాను పరిశీలించి, తాను ఏ మ్యాపింగ్‌కు అర్హుడో తెలుసుకుని (బిఎల్ఓ)ద్వారా ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసత్య ప్రచారం మానుకోవాలి

**కాంగ్రెస్ నాయకులు.. రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్**



**కోదాడ అక్షిత ప్రతినిధి** నల్గొండలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ప్రజల నుంచి లభించిన విశేష ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్ ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.మంగళవారం కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నల్గొండ సభ విజయవంతం కావడంతో రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకత్వం భయాందోళనకు గురైందన్నారు. అందుకే ప్రజల దృష్టి మరల్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రిని విమర్శించే ముందు తన రాజకీయ చరిత్రను పరిశీలించుకోవాలని సూచించారు. తన హయాంలో మట్టి మాఫియా, ఇసుక మాఫియాలకు అండగా నిలిచి కోట్ల రూపాయల దోపిడీ జరిగిందనే ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.దళిత బంధు పథకం అమలులో లబ్ధిదారుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలను ప్రజలు మర్చిపోలేదని పేర్కొంటూ, ఆ ఆరోపణలు అసత్యమైతే బహిరంగంగా సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. వైన్ షాపుల కేటాయింపుల్లో బినామీల ద్వారా సిండికేట్లు ఏర్పాటు చేసి భారీగా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలపై కూడా మాజీ ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. ఇతరులపై ఆరోపణలు చేసే ముందు తన రాజకీయ ప్రయాణానికి సంబంధించిన వాస్తవాలను ప్రజలకు చెప్పాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకున్నారని చేస్తున్న ఆరోపణలకు ఒక్క ఆధారం కూడా లేదని పేర్కొన్న వారు, నిజంగా ఆధారాలు ఉంటే ప్రజల ముందుకు తీసుకురావాలని, లేకపోతే అబద్ధపు ప్రచారాన్ని వెంటనే నిలిపివేసి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలతో రాజకీయాలు చేసే బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రావెళ్ల కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్ అన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగానూ, చట్టపరంగానూ గట్టిగా ఎదుర్కొంటుందని వారు స్పష్టం చేశారు.

# పాల సంఘం నూతన చైర్మన్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**అక్షిత రామన్నపేట ప్రతినిధి :** రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన నీల చెన్నకేశవులు దుబ్బాక పాల సంఘం నూతన చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల రాంబాబు, నాయకులు ఆవుల శ్రీధర్, గుండాల శేఖర్, సింగారపు రమేష్, వరికుప్పల పెద్ద మైసయ్య, శాంతి కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
బుధవారం |01| జూలై| 2026

## వికారాబాద్ జిల్లా తేజ ఫంక్షన్ హాల్ నందు జిల్లా వ్యవసాయ అధికారి

### రిటైర్మెంట్ సందర్భంగా ఘన సన్మాన సభ



**వికారాబాద్ :అక్షిత బ్యూరో,** నిర్వహించిన రిటైర్మెంట్ సన్మాన సభలో దీర్ఘకాలం పాటు అంకితభావంతో సేవలందించిన రాజారత్నం జిల్లా వ్యవసాయ అధికారి ఘనంగా సత్కరించారు.సభకు ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకటాచారి మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి సేవలను కొనియాడి, వారి క్రమశిక్షణ, నిజాయితీ, విధి నిర్వహణలో చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సహోద్యోగులు, అధికారులు తమ అనుభవాలను పంచుకొని, వారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.పదవీ విరమణ పొందిన రాజా రత్నం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, తన సేవాకాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహోద్యోగులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో పాల్గొంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాస్; అడిషనల్ డిఆర్డిఏ సత్తయ్య ;డిపిఓ జయసుధ ;డిపిఆర్ఓ చెన్నమ్మ ; నూతన జిల్లా వ్యవసాయ అధికారి కవిత ;ఏవో పర్వీన్ ఖాతూమ్ ; మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ; అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు మరియు పలువురు ఆహ్వానితులు పాల్గొని పదవీ విరమణ పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామబంటు హనుమాన్‌కి ఘనంగా ఆకు పూజ

### అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప దానం

### అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు



**కోదాడ అక్షిత ప్రతినిధి** కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరానికి చేరుకున్న సందర్భంగా మొదటి మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాదాత ఓరుగంటి స్వర్ణలత జ్ఞాపకార్థం భర్త ఓరుగంటి కృష్ణమూర్తి కుమారులు, కోడళ్ళు రాజేష్, స్వాతి, భాను ప్రకాష్, మౌనిక, కుమార్తె అల్లుడు కొదుమూరి స్వప్న, ఆనంద్ మరొక దాత కె.వి లక్ష్మారెడ్డి,పద్మ దంపతులు ఇతర దాతల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం స్వామివారి అన్నదానానికి సహకరిస్తున్న దాతలను ఘనంగా సన్మానించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులుడి.హనుమంతరావు,వి.కృష్ణమూర్తి,సెక్రటరీ తిరుపతయ్య,శిరీష,బ్యాటరీచారి ఉమామహేశ్వరరావు,పెద్ది శేషు,ఆకులపుల్లారావు,క్రాంతి, బిఎల్ఎన్ రెడ్డి బి.సత్యం,వి.రామారావు,కె రవి కుమార్,డాక్టర్ శ్రీకాంత్,పీ శ్రీనివాసరావు రామకృష్ణ పవన్,సతీష్,రంగా .శ్రీను,ప్రకాష్, లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి.రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు మహబూబ్ నగర్ కోసమే

# రాజకీయాలు చేస్తా

### ట్రిపుల్ ఐటీలో 65% స్థానిక విద్యార్థులు

### మహబూబ్ నగర్‌కు గర్వకారణం

### ప్రభుత్వ పాఠశాలల ఫలితాల్లో రికార్డు

### 100% నగరంలో, 94% జిల్లాలో

### విద్యా విప్లవం వైపు మహబూబ్ నగర్

### శతశాతం లక్ష్యంతో ముందుకు

### బాసర కంటే మహబూబ్ నగర్ ఐఐటీ కటాఫ్ ఎక్కువ

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ , అక్షిత న్యూస్:** రాజకీయాల కోసం రాజకీయాల్లోకి తాను రాలేదని, కేవలం భవిష్యత్తు మహబూబ్ నగర్ కోసమే రాజకీయాలకు వచ్చానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ట్రిపుల్ ఐటీ కాలేజీ లో 65శాతం మన ఉమ్మడి మహబూబ్ నగర్ బిడ్డలే ప్రవేశాలు పొందారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం ₹ 600 కోట్లు మంజూరు చేయించుకొచ్చిన దానికంటే కూడా ఇది తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగించిందన్నారు. గత ఏడాది చాలా తక్కువ మంది ఉమ్మడి జిల్లా విద్యార్థులు ఐఐటి కళాశాలలో ప్రవేశాలు పొందారని దానిని దృష్టిలో ఉంచుకుని ఎలాగైనా మన మహబూబ్ నగర్ బిడ్డలే అధికంగా ఐఐటీ కళాశాలలో సీట్లు పొందాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా విద్యార్థులకు క్యూఆర్ కోడ్ తో తయారు చేయించిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందించి, శతశాతం కార్యక్రమం ద్వారా సొంత నిధులతో నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ హైస్కూల్ లో విద్యా వాలంటీర్లను నియమించడం జరిగిందని, వారు విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని ఆయన చెప్పారు. ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన ఫలితాలు మన మహబూబ్ నగర్ విద్యార్థులు సాధించారని ఆయన చెప్పారు. ఈ విజయానికి ప్రధాన కారణం ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, విద్యా వాలంటీర్లు మరియు మేము చూపించిన ప్రత్యేక శ్రద్ధ కూడా ఒకటి అని ఆయన చెప్పారు. శతశాతం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన విద్యార్థులకు 45 రోజులపాటు ఐఐటీ లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అందుకు ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించి, 170 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చామని ఆయన చెప్పారు.

ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో జిల్లా విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ప్రవేశాలు పొందేలా "శతశాతం" కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యజ్ఞంలా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థులకు అదనపు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. మహబూబ్ నగర్‌లో 100 శాతం ఫలితాలు నమోదు కాగా, జిల్లాలో అది 94 శాతం మేరకు రావడం ఆనందకరమని, గర్వకారణమని అన్నారు. ఇది ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఫలితమని కొనియాడారు. ప్రతి విద్యార్థి ట్రిపుల్ ఐటీ వంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఏడాది ట్రిపుల్ ఐటీకి దరఖాస్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగి సుమారు 33 వేల వరకు చేరిందని, గత ఏడాది 19720 మాత్రమే దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, సిజే బెనహర్, జిల్లా గొర్రెల కాపరులు సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, కార్పొరేటర్ మజ్జీద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

### ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** తాడూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, బిఎల్వోలు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాన్ని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓకు అందజేసేలా ప్రజలకు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని పక్షంలో ఓటరు జాబితాలో పేరు నమోదు కాకపోవచ్చనే అంశాన్ని ప్రతి కుటుంబానికి స్పష్టంగా వివరించాలని బీఎల్ఓలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతం చేయడం ప్రతి అధికారికి బాధ్యత అని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా గడ్డం విజయ్ నివాసానికి వెళ్లి బీఎల్ఓ విజయ ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బీఎల్ఓలతో నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయిలో ఇలా పంపిణీ చేస్తున్నారు ఎలా అవగాహన కల్పిస్తున్నారనే విధానంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......, ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయడమే కాకుండా, వాటిని ఎలా నింపాలి, ఏయే కాలమ్‌లలో ఏ వివరాలు నమోదు చేయాలి, ఎలాంటి ఆధార పత్రాలు జత చేయాలి, పూర్తి చేసిన ఫారాలను ఎప్పటిలోగా బీఎల్ఓలకు తిరిగి అందజేయాలి అనే విషయాలను ప్రజలకు ఓర్పుతో, స్పష్టంగా వివరించాలని, ప్రజల్లో ఎలాంటి అపోహలు, సందేహాలు లేకుండా అవగాహన కల్పించడం బీఎల్ఓల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఎవరైనా ఇంటి వద్ద అందుబాటులో లేకపోతే మరోసారి వెళ్లి ఫారాలను అందజేయాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా ఈ ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎర్రోళ్ల నాగమణి అనే మహిళ జిల్లా కలెక్టర్‌ను కలిసి తనకు ప్రస్తుతం పూరిగుడిసె మాత్రమే ఉందని, ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని, తన కుటుంబానికి కూడా ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆమె సమస్యను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన ప్రతి కుటుంబానికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో కచ్చితంగా గృహం మంజూరు అవుతుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి మంజూరు ఉత్తర్వులు వచ్చిన వెంటనే గృహ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసుకునేలా ముందస్తుగా సిద్ధంగా ఉండాలని ఆమెకు కలెక్టర్ సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట తాడూరు మండల తహసీల్దార్ రామకృష్ణ, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ అధికారులు,

బూత్ లెవల్ అధికారిని విజయా తదితరులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉర్కొండ పర్యటనకు ముందస్తు

# ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**సీఎం పర్యటన విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి,**

**పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ దర్శనానికి ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష,**





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** ఆలయ పరిసరాలు, హెలిప్యాడ్ స్థలం, మండల స్థాయి నూతన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలై నెలలో నాగర్‌కర్నూల్ జిల్లా ఉర్కొండ మండల కేంద్రంలోని అత్యంత ప్రసిద్ధ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి ఉర్కొండలో విస్తృతంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.

ఆలయ పండితులు ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాలను కలెక్టర్, ఎస్పీకి అందజేశారు. అధికారులతో కలిసి పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ పరిసరాలను సందర్శించి, ముఖ్యమంత్రి ఆలయ దర్శనం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఆలయ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భక్తుల రాకపోకలు, వాహనాల పార్కింగ్, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

అనంతరం ఉర్కొండపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానాన్ని సందర్శించి, ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం ప్రతిపాదించే హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, భద్రతా ప్రమాణాలు, హెలికాప్టర్ దిగిన అనంతరం కాన్వాయ్ రాకపోకలకు అవసరమైన రహదారుల పరిస్థితి, బ్యారికేడింగ్, పోలీసు బందోబస్తు, అగ్నిమాపక, అంబులెన్స్ తదితర అత్యవసర సేవల ఏర్పాట్లపై అధికారులతో సమగ్రంగా చర్చించి తగిన సూచనలు చేశారు.

పర్యటనలో భాగంగా ఉర్కొండ మండలంలో ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ మండల స్థాయి అధికారుల కార్యాలయ సముదాయం నిర్మాణానికి, నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాలను కూడా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా అన్ని మౌలిక వసతులతో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థల సేకరణ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ఉర్కొండ రైతు వేదికలో వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జిల్లాకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైనదని, ప్రతి శాఖ అధికారి పూర్తి బాధ్యతతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలని, అప్పగించిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మండలంలోని 16 గ్రామపంచాయతీల్లో పరిశుభ్రత, పచ్చదనం రోజువారి కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పోలీసు అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. ఆలయ పరిసరాలు, హెలిప్యాడ్, ప్రయాణ మార్గాలు, సభా ప్రాంగణం తదితర ప్రాంతాల్లో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అశోక్, హర్షవర్ధన్, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, జిల్లా ఏడి సర్వేయర్ గిరిధర్, ఉర్కొండ తహసీల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# రూ.15 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సామేలు

**త్వరలోనే తిరుమలగిరి - మాలిపురం డబుల్ రోడ్డు పనులు ప్రారంభం**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: అందరూ తమ పిల్లలను చేర్పించాలి**

**ప్రజా పాలన ప్రభుత్వం లోనే నియోజక వర్గ సమగ్రాభివృద్ధి.. ఎమ్మెల్యే**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిది:** తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామంలో రూ. 15 లక్షల యం పి యల్ ఏ డి యస్ నిధులతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఘనంగా శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. మాలిపురం గ్రామంలో నిర్మించే ఎస్సీ కమ్యూనిటీ హాలు భవనానికి తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో భాగంగానే త్వరలోనే తిరుమలగిరి నుండి మాలిపురం వచ్చే రహదారిని డబుల్ రోడ్డుగా మార్చే పనులను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు.

ముఖ్యంగా విద్యా వ్యవస్థపై ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ.. నియోజకవర్గంలోని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సర్కారు బడుల్లో కార్పొరేట్ స్థాయికి ధీటుగా నాణ్యమైన విద్య అందుతోందని ఆయన స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.

ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. నరేష్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు జుమ్మిలాల్ నాయక్, స్థానిక మున్సిపాలిటీ కౌన్సిలర్లు తిరుమణి యాదగిరి, కేసీడి కవిత వెంకట్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, చింతకాయల సుధాకర్,కందుకూరు లక్ష్మయ్య, వంగాల ధనయ్య, జంపాల బిక్షం, కుర్ర శ్రీను, పి. నరేష్, వంశీ, నాయిని కృష్ణలతో పాటు వివిధ విభాగాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాలిపురం గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మదీనగూడ డివిజన్‌లో డ్వాక్రా మహిళలకు ఘనంగా ఉచిత చీరల పంపిణీ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** తెలంగాణ ప్రభుత్వ మహిళా సంక్షేమ పథకాలలో భాగంగా 237 మదీనగూడ డివిజన్ పరిధిలోని డ్వాక్రా పొదుపు సంఘాల మహిళా సభ్యులకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ హాజరై, మహిళా లబ్ధిదారులకు స్వయంగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఆశ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి , యాదగిరి , సుదీష్ , రాజు , భగత్ , శ్రవణ్ , వీరేందర్ , గోపి , సిరీష , రవళి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అందరూ కలిసి కృషి చేస్తున్నారు.

## కుబీర్ మండల కొత్త ఎంపీడీవోగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

**కార్యాలయ సిబ్బంది, మండల కార్యదర్శుల సంఘం, సర్పంచుల ఘన స్వాగతం**

**శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు**





**నిర్మల్ అక్షిత బ్యూరో, జూన్ 30:--** కుబీర్ మండలానికి నూతన ఎంపీడీవోగా నియమితులైన శ్రీనివాస్ మంగళవారం కుబీర్ మండల పరిషత్ కార్యాలయంలో అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఎంపీవో ఎ,భీమేష్ నుంచి ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, కుబీర్ మండల కార్యదర్శుల సంఘం ప్రతినిధులు, మండలంలోని పలువురు సర్పంచులు కలిసి నూతన ఎంపీడీవో శ్రీనివాస్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలుకుతూ, నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సకాలంలో చేరేలా పారదర్శకంగా అమలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల సహకారంతో మండల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీవో ఎ,భీమేష్ ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, మండల కార్యదర్శుల సంఘం సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎమ్మార్వోకు వినతి పత్రం



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి** భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు అని బి శ్రీనివాసులు తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ సిఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భవన నిర్మాణ కార్మిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో కల్వకుర్తి మండల తాసిల్దార్ ఇబ్రహీం కు వినతి పత్రం అందజేస్తూ ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శ్రీనివాసులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకీ చేస్తూ జీవో 12 ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మరియు సహజ మరణాన్ని కి ఇచ్చే రెండు లక్షలను ఐదు లక్షలకు పెంచాలని అన్నారు మరియు ఇండ్లు లేని నిరుపేద కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ నెలకు 6000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు భవన నిర్మాణ కార్మిక సంఘం కల్వకుర్తి కమిటీ కోశాధికారి యాదయ్య నాయకులు రాజు గౌడ్ టి ప్రభాకర్ రెడ్డి జి జంగయ్య జి వెంకటయ్య సుదర్శన్ రెడ్డి పడకంటి రాజు సాగర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విశ్వశాంతి విద్యార్థులు

### అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు సత్కారం




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** 10వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించడం ద్వారా బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విశ్వశాంతి విద్యార్థులు కే. అఖిల్, యండి అర్ఫాజ్ అలీ లను మంగళవారం ఘనంగా సత్కరించారు. అఖిల్ ఎస్సెస్సీలో 574 మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు . ప్రభుత్వ బీసీ హాస్టల్ లో ఉంటూ పది లో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా హైదరాబాద్ లో రూ.10 వేల నగదు పురస్కారాన్ని, సన్మానం అందుకున్నాడు.

**అర్ఫాజ్ కు పాలిసెట్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్**

అర్ఫాజ్ బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడమే కాకుండా తెలంగాణ పాలిసెట్--2026లో 120కు 120 మార్కులు సాధించి రాష్ట్ర ప్రథమ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు.ప్రస్తుతం ఓ ప్రముఖ కార్పొరేట్ కళాశాల అర్ఫాజ్ కు ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా అందజేస్తుంది ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు సూచించారు.

## పాఠశాలల్లో 100 శాతం హాజరు ఉండేలా

# ఉపాధ్యాయులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత







**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** విద్యార్థులు పాఠశాలలకు 100 శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల పెట్రోల్ బంక్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు 100 శాతంతో పాఠశాలలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకొని, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు అవసరమైన పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యార్థులకు ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో పట్టు సాధించేలా తర్ఫీదు అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని తెలిపారు. బడి బయట తిరుగుతున్న విద్యార్థిని పాఠశాలకు ఎందుకు వెళ్లలేదని వివరాలు అడిగి ప్రతి రోజు పాఠశాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించి వంటశాల, సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన ఆహారాన్ని అందించాలని, కాలం చెల్లిన సరుకులను వంట తయారీలో వినియోగించకూడదని తెలిపారు.. వర్షాకాలం దృష్ట్యా, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, గురుకుల పాఠశాలకు ఇంకా రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ జయప్రద, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ అనంతరం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




**వరంగల్, అక్షిత బ్యూరో:** పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి నేడు పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేడు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు బాధ్యతయుతమైన విధులు నిర్వర్తించడంతో పాటు నేటి తరం పోలీసులు అదర్శంగా నిలుస్తున్నారని, పదవీ కాలంలో శాంతి భద్రతల పరిరక్షణకై నిత్యం విధులకు అంకితమైన పోలీస్ అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయాన్ని గడపాలని, భవిష్యత్తులో సేవ కార్యక్రమాల్లో పాల్గోనాలని సిపి తెలిపారు. పదవీ విరమణ పోందిన వారిలో అడిషినల్ డిసిపి రవి, ఎస్.ఐలు విజయ్‌కుమార్, రాజయ్య, రవీందర్ రెడ్డి, విజయ్‌కుమార్, జనార్థన్, ఆమరేందర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, సంపత్, రమేష్, ఏ.ఎస్.ఐలు రమేష్, రాంధన్, బుచ్చయ్య, నర్సింగ రావు, సత్తయ్య, హెడ్ కానిస్టేబుల్లు రవికుమార్, ప్రభాకర్, కుమార స్వామి, సత్యదేవ్, కానిస్టేబుళ్ళు గ్యామ, సుధాకర్, సలావుద్దీన్ వున్నారు.

ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్, ఏసిపిలు అంతయ్య,సురేంద్ర, ఆర్.ఐలు సతీష్, స్పర్జన్ రాజ్, హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్ శివకుమార్, ఆర్.ఎస్.ఐ శ్రావణ్‌కుమార్‌తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భైంసా ఏరియా ఆసుపత్రిలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### వైద్య సేవలు నాణ్యంగా అందించాలి

### నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అధికారులకు హెచ్చరిక





**నిర్మల్ అక్షిత బ్యూరో, జూన్ 30:--** భైంసా సబ్ కలెక్టర్, అజ్మీర సంకేత్ కుమార్ ఐఏఎస్ మంగళవారం భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, మౌలిక సదుపాయాలపై సమగ్రంగా పరిశీలించారు.తనిఖీలో భాగంగా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదును పరిశీలించిన సబ్ కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ వార్డులు, అత్యవసర విభాగం, ప్రయోగశాల (ల్యాబ్), ఫార్మసీని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా ఆసుపత్రిలో మందుల లభ్యత, పారిశుద్ధ్యం, పరిశుభ్రత నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మందులు, వైద్య సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించడంతో పాటు ఆసుపత్రిలో పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు.